ముగిసిన 'ముస్కాన్'

- జిల్లా వ్యాప్తంగా 25 మంది బాలకార్మికుల గుర్తింపు
- విద్యాలయాల్లో చేర్పించిన అధికారులు

కలెక్టరేట్, జూలై 31 : బాలకార్మికుల గుర్తింపు నకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ముగి సింది. ఇందులో భాగంగా ఈసారి జూలై 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. సీడబ్ల్యూసీ, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన పలు బృందాలు, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న 25 మంది బాలలను గుర్తించాయి. అలాగే పిల్లలను పనిలో చేర్చుకున్న ఏడుగురు యజమాను లపై కేసులు కూడా నమోదు చేశారు. కాగా, వివిధ చోట్ల బాలకార్మికులుగా గుర్తించిన వారిలో 22 మంది బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్, సభ్యులు

వీరిలో తెలంగాణకు చెందిన వారు ముగ్గురు, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు, రాజస్థాన్‌కు చెందిన ఏడుగురు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఇద్దరు, ఆంధ్రాకు చెందిన ఇద్దరు, జార్ఖండ్‌కు చెందిన ఒకరు, ఒడిశాకు చెందిన ఒకరు, నేపాల్ దేశానికి చెందిన ఒక బాలుడు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆపరే షన్ ముస్కాన్ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌ప ర్సన్ ధనలక్ష్మితో పాటు కమిటీ సభ్యులు రెండ్ల కళిం గశేఖర్, కె.విజయ్‌కుమార్, రాధ, అర్చనరెడ్డితో పాటు సమగ్ర బాలల పరిరక్షణ పథకం సభ్యులు, చైల్డ్‌లైన్ 1098 ప్రతినిధులు, పోలీస్, కార్మికశాఖ, రెవెన్యూ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సంయు క్తాధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా పూర్తి చేసినట్లు సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి బుధ వారం వెల్లడించారు.

గుంతలు పడిన వంతెనకు వీర్ల మరమ్మతులు

రామడుగు, జూలై 31 : వెలిచాల శివారులో నాసి రకంగా నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకొని గుంతలు పడడంతో, బుధ వారం రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటే శ్వరరావు స్వయంగా వంతెనవద్దకు చేరుకొని మరమ్మతులు చేపట్టారు. భారీ వర్షాల కారణంగా నాసిరకంగా నిర్మించిన వంతెనకు ఇరువైపులా భారీగా గుంతలు పడడంతో వెలి చాలతో పాటు అటుగా వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా, ప్రభుత్వ అధికారులు పట్టించు కోకపోవడంతో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రామడుగు సింగిల్ విండో చైర్మన్ తానే స్వయంగా రంగంలోకి దిగారు. బుధవారం వంతెనవద్దకు చేరుకొని కంకర, ఇసుక, సిమెంట్‌తో గుంతలకు మరమ్మతులు చేయించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా సభ్యుడు సంజీవరావు, మాజీ ఉప సర్పంచ్ పూదరి వెంకటేశ్, దైవాల రమణ, పీసరి అనిల్, ముచ్చ రాజేందర్ తదితరులు ఉన్నారు.

వెలిచాలకు వెళ్లే దారిలో ఏర్పడిన గుంతలను మరమ్మతు చేయిస్తున్న రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు

గీతాంజలి విద్యాలయంలో బోనాల వేడుకలు

రుద్రారం గీతాంజలి మోడల్‌స్కూల్‌లో బోనాల వేడుకల్లో విద్యార్థులతో కలిసి బోనం ఎత్తుకున్న మాజీ ఎంపీటీసీ గుర్రం దేవిక

రామడుగు, జూలై 31: మండలంలోని రుద్రారం గీతాంజలి మోడల్‌స్కూ ల్‌లో బుధవారం విద్యార్థులు బోనాల వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారు, పోతరాజుల వేషధారణలో ఆకట్టుకున్నారు. మాజీ ఎంపీటీసీ గుర్రం దేవిక విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాల్లోని నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం పాఠశాలలో జరి గిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం రాజశేఖర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక

శశాంక్‌ను అభినందిస్తున్న విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి, జూలై 31 : జాతీయస్థాయి హాకీ పోటీలకు అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి టి. శశాంక్ ఎంపి కయ్యాడు. ఇటీవల కేరళలోని కొల్లం ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూని యర్ హాకీ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న శశాంక పోటీల్లో అద్భుత ప్రతిభ చూపి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికకాగా, బుధవారం పాఠ శాలలో జరిగిన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వీ నరేందర్‌రెడ్డి అభినం దించారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు అత్యు త్తమ శిక్షణలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, కోచ్‌లు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఘనంగా వీడ్కోలు

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూటర్లు

కోర్టుచౌరస్తా, జూలై 31 : కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, కరీంనగర్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తి స్తున్న వింజమూరు వెంకటేశ్వర్లుకు రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూట ర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఆయనకు ఉమ్మడి జిల్లాలోని ప్రాసిక్యూటర్లు మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా వెంక టేశ్వర్లు మాట్లాడుతూ, ఆరు సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలోని ప్రాసిక్యూ టర్లు పూర్తిగా సహకారం అందించారని, అలాగే ప్రాసిక్యూటర్లు విధినిర్వహ ణలో బాధ్యత కలిగి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం ప్రాసి క్యూటర్లు శాలువా జ్ఞాపికలతో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు లక్ష్మీప్రసాద్, శరత్, నర్సింగరావు, జంగిలి మల్లి కార్జున్, తుమికి పవన్ కుమార్, ఆరెల్లి రాములు, జూలూరు శ్రీరాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, కాసారం మల్లేశం, పెంట శ్రీనివాస్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు హరిశంకర్‌రావు, రమణారావు, న్యాయవాదులు పాక సజన్ కుమార్, రఘు రామన్, ముద్దమల్ల సుధాకర్, ఉమ్మడి జిల్లా వ్యాప్త అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

సేవల ద్వారానే గుర్తింపు

ఉమను సత్కరిస్తున్న ఏసీ, తదితరులు

కమాన్‌చౌరస్తా, జూలై 31 : ప్రతి ఉద్యోగి తమ విధులు సక్రమంగా నిర్వర్తిం చాలని అప్పుడే, మనం చేసే పనికి, మనకు గుర్తింపు ఉంటుందని దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ ఆకునూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. అసి స్టెంట్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పావురపు ఉమ ఉద్యోగ విరమణ సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. అనంతరం పలువురు ఉమ్మడి జిల్లాకు చెందిన ఈవోలు, మేనేజర్లు, సిబ్బంది, అర్చకులు, కార్యాలయ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఏసీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏసీ కార్యాలయ సూపరింటెండెంట్ నాయిని సుప్రియ, కరీంనగర్, పెద్దపల్లి, జగి త్యాల డివిజన్ల ఎండోమెంట్ ఇన్స్పెక్టర్లు, ఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నర్సింగ్ పాఠశాల ప్రిన్సిపాల్

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతి

విద్యానగర్, జూలై 31: కరీంనగర్ ప్రభుత్వ నర్సింగ్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతి బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ వద్ద కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నర్సింగ్ పాఠశాల సమస్యలపై వినతి పత్రం అందించారు. విద్యార్థినులకు కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వెంటనే వాటిని సమకూర్చాలని కోరారు. ప్రిన్సిపాల్ వెంట సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్టీసీ అధికారులు

తెలంగాణచౌక్, జూలై 31: ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్ ఏటీఎం రామా రావు, ఉమ్మడి జిల్లా సెల్ లీడర్ రాజు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్టీసీ అందిస్తున్న లాజిస్టిక్ సేవ లను వివరించారు. వాటిని ప్రభుత్వ సంబంధిత శాఖలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

గంగాధర, జూలై 31 : మల్లాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దూస దీపక్ అనారోగ్యంతో మృతి చెందగా, అంత్యక్రియల కోసం నాయకుడు తూడి లచ్చయ్య రూ.10 వేలు అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ మొత్తాన్ని టీఎల్ యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయగా, వారు తూడి లచ్చయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

డబుల్ బెడ్రూంల నిర్మాణంపై దృష్టి సారించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్

కలెక్టరేట్, జూలై 31: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పనుల్లో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ఆదేశించారు. డబుల్ ఇండ్ల నిర్మాణంపై జిల్లాలోని మండలాల తహ సీల్దార్లతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాకు మొత్తంగా 6,744 ఇండ్లు మంజూరై నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నా యని, వీటిలో 4,913 ఇండ్లకు ఒప్పందం జరిగినట్లు రికార్డులు చెబుతు న్నాయని తెలిపారు. ఇంకా నిర్మాణం ప్రారంభించని ఇండ్లను వెంటనే మొద లుపెట్టి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ చివరిదశలో ఉన్న వాటి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గుత్తే దారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పనులు పరిశీలించాల న్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఆర్‌డో పవన్‌కు మార్, ఆర్డీవోలు కుందారపు మహే శ్వర్, రమేశ్‌బాబు, హౌసింగ్ ఎస్ఈ శ్రీనివాస్, ఇంజినీరింగ్ అధికారులు, పలు మండలాల నుంచి వచ్చిన తహసీ ల్దార్లు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన సీపీ

కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న సీపీ

రాంనగర్/ గన్నేరువరం, జూలై 31 : కరీంనగర్ కమిష నరేట్ పరిధిలోని కొత్తపల్లి, గన్నేరువరం పోలీస్ స్టేషన్లను బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తనిఖీ చేశారు. పోలీస్ స్టేష న్‌లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. వాటికి గల కారణాలు తెలుసుకొని త్వరగా వాటిని పూర్తి చేయాలని సూచించారు. విసిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కద లికలను ఎప్పటికప్పుడూ గమనించా లన్నారు. ప్రతి నెలా వారికి సంబం ధించిన నూతన సమాచారం సేక రించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్‌గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. కార్యక్ర మంలో ఎస్ఐలు సాంబమూర్తి, ఎస్ఐ నరేశ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

వీణవంక, జూలై 31: మొక్కలు నాటి వాటిని సంరక్షిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డీసీవో రామాంజ నేయులు అన్నారు. చల్లూరు గ్రామంలో వీణవంక సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవానికి ఆయన హాజరయ్యారు. సొసైటీ చైర్మన్ మావురపు విజయభాస్క ర్‌రెడ్డి, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి సుమారు వెయ్యి మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న సొసైటీ భవనాన్ని డీసీవో సొసైటీ చైర్మన్, పాలకవర్గంతో కలిసి పరిశీలించారు. ములకనూరు సంఘంలా వీణవంక సొసైటీ ఎదగాలని ఆకాంక్షించారు. కాగా, సొసైటీ ఆధ్వర్యంలో ఖాళీ స్థలంలో ప్రహరీ నిర్మాణం, పెట్రోల్ బంక్ మంజూరు చేస్తానని డీసీవో హామీ ఇచ్చారని సొసైటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ప్రభాకర్, సొసైటీ సీఈవో ప్రకాశ్‌రెడ్డి, డైరెక్టర్లు గెల్లు మల్లయ్య, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మడుగూరి సమ్మిరెడ్డి, ఏపీవో స్వామి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

నేతన్నలపై ప్రభుత్వానికి కనికరం లేదు

గంగాధర, జూలై 31: నేతన్నలపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదని, అందుకే ఉపా ధిని చూపకుండా వారికి గోసపెడుతున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. మండలం లోని గర్శకుర్తిలో చేనేత కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షను బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. నేతన్నల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వాసాల రమేశ్, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పెరుక శ్రావణ్, మండలాధ్యక్షుడు కోల అశోక్, నాయ కులు రమణారెడ్డి, శ్రీపతి రాజేందర్‌ప్రసాద్, శ్రీపతి చంద్రశేఖర్, రేండ్ల శ్రీనివాస్, ఆకుల మనోహర్, వొడ్నాల రాజు, దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

చొప్పదండి, జూలై 31: మండలంలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన జిల్లా శంకరయ్య(52) ప్రమాదవ శాత్తు బైక్ అదుపుతప్పి కిందపడడంతో తీవ్ర గాయాలై దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ అనూష తెలిపిన వివరాల ప్రకారం.. శంకరయ్య మంగ ళవారం సాయంత్రం వ్యవసాయ పనులు చూసుకుని, మోటార్ సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా పాత ఎల్లమ్మ గుడి వద్ద అదుపుతప్పి పడిపోయాడు. తలకు గాయం కావడంతో వెంటనే అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తీసుకు వెళ్లగా అప్పటికే మృతిచెందాడు. మృతుడి భార్య రాజే శ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు..

చిగురుమామిడి, జూలై 31: మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన భీమర రమేశ్ -గౌతమి దంపతులతో పాటు వారి కుమారుడు హిమాన్ష(6) ఆదివారం భీమ దేవరపల్లి మండలం ముల్కనూరు సమ్మక్క కార్నర్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. బాలుడి తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితికి వెళ్ల డంతో ఎంజీఎం దవాఖానలో చేర్పించగా, పరిస్థితి విష మించడంతో మంగళవారం రాత్రి అతడు మృతి చెందాడు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుమా రుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్..

చిగురుమామిడి, జూలై 31: సీతారాంపూర్ గ్రామానికి చెందిన ముస్కుల అనిల్ రెడ్డి (36) అనే ఆటో డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మంగ ళవారం రాత్రి మృతి చెందాడు. జూలై 16న సీతారాం పూర్ నుంచి బెజ్జంకి మండలం రేగులపల్లెకు ప్రయాణికు రాలిని తీసుకుని వెళ్తుండగా కారు ఢీకొనడంతో ప్రయాణి కురాలు అక్కడికక్కడే మృతిచెందగా, ఆటో డ్రైవర్ అనిల్ రెడ్డి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అతడిని కరీన గర్‌లోని హాస్పిటల్‌లో చేర్పించగా, బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతు డికి భార్య, కూతురు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు గోలి బాపురెడ్డి, భేతి రాజిరెడ్డి, రైతు సంఘం నాయకులు ముస్కుల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

వేంకటేశ్వర స్వామిని దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

రామడుగు, జూలై 31: హిందువుల ఆరాధ్య దైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కదిరి కృష్ణ అనేవ్యక్తిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రామడుగు పోలీస్‌స్టేషన్‌లో నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయ కులు కట్ట రవీందర్, అంజిబాబు, లక్ష్మారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చొప్పదండి, జూలై 31: మండలంలోని దేశాయిపేట, అర్నకొండ, వెదురుగట్ట గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామ ర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, సింగి ల్‌విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, నాయకులు బండారపు అజయ్‌కుమార్ గౌడ్, ఏనుగు స్వామిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్ తదితరులున్నారు.

కేశవపట్నం ఎస్ఐగా రవి

తిమ్మాపూర్, జూలై 31: కేశవపట్నం ఎస్ ఐగా కే రవి బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పని చేసిన పాకాల లక్ష్మారెడ్డి కరీంనగర్ టాస్క్ ఫోర్స్‌కు బదిలీ అయ్యారు. ఎస్ఐ రవి కరీంనగర్ టూటౌన్ నుంచి బది లీపై వచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై, చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించేవారిపై ఉక్కుపాదం మోపుతానని హెచ్చరించారు. సమస్యలుంటే ప్రజలు నేరుగా సంప్రదించాలన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

చొప్పదండి, జూలై 31: చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన కొత్తూరు మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, డైరెక్టర్లను మాజీ సర్పంచుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మార్కెట్ కార్యా లయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచులు కొత్తూరు శంకర్, నెరుమట్ల బత్తిని బుచ్చయ్య, కౌన్సి లర్ కొట్టే అశోక్, నాయకులు పురం రాజేశం, మునిగాల సుధాకర్ గౌడ్, మనో హర్, తోట్ల తిరుపతి, గజ్జెల మొగిలి, పెరు మళ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక, జూలై 31: కోర్కళ్ గ్రామ శివారు మానేరువాగు నుంచి ఇసుకను అక్ర మంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్ ఎండీ అజారొద్దీన్, ఓనర్ వీరవేని శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేష న్‌కు తరలించినట్లు చెప్పారు.

బావిలో పడి వృద్ధురాలు మృతి

వీణవంక, జూలై 31: బొంతుపల్లిలో బహిర్భూమికి వెళ్లిన పోలు సత్తమ్మ (84) అనే వృద్ధురాలు బుధవారం ప్రమాదవశాత్తు ఓ వ్యవసాయ బావిలో పడి మృతిచెందింది. మృతురాలి కొడుకు మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సైదాపూర్, జూలై 31: ఘనపూర్ గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడబోయిన వెంకటరెడ్డిభార్య శ్రీమతి అనా రోగ్యంతో మంగళవారం మృతిచెందింది. బుధవారం వారి కుటుంబసభ్యులను బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు రావుల రవీందర్‌రెడ్డి, కొల్ల శంకర్‌రెడ్డి, ఓలాద్రి మహిపాల్‌రెడ్డి, సారయ్య పరామర్శించారు.

కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జూలై 31: ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ పూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఈనెల 25న కరీంనగర్‌లో నిర్వహించనున్న రెండో రాష్ట్రస్థాయి కుంగ్ పూ, కరాటే చాంపియన్ షిప్ పోటీలకు సంబంధించిన వాల్ పోస్ట ర్‌ను రాష్ట్ర ఒలింపిక్ సంఘం సభ్యుడు, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ, పీజీ కళా శాలల అధినేత గోవిందవరం కృష్ణ, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు నిరం జనాచారి, పోటీల కన్వీనర్ ఎలగందుల శ్రీని వాస్, కుంగ్ పూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాండ్రాల లింగమూర్తి, ఉపాధ్యక్షులు సీహెచ్ రాజేందర్, కోడూరి శేఖర్, సిలివేరి మహేందర్, జగన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

చిగురుమామిడి, జూలై 31: గ్రామపంచాయతీల్లో అభి వృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని. లేనియెడల ఈ నెల 2న హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జక్కుల రవి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో మాజీ సర్పంచులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో భాశం మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల్ల వెంకటేశం, గోలి బాపురెడ్డి, బోయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

188మంది రైతులకు రెండో విడుత రుణమాఫీ

చొప్పదండి, జూలై 31: రైతు రుణమాఫీ పథకంలో రెండో విడుత చొప్పదండి సహకార సంఘంలో రుణం తీసుకున్న 188 మంది రైతుల ఖాతాల్లో రూ. 1,81,53,621 జమ అయినట్లు సహకార సంఘం అధ్య క్షుడు వెల్మ మల్లారెడ్డి బుధవారం తెలిపారు. రెండు విడు తల్లో 633 మందికి రుణం మాఫీ అయిందని తెలిపారు. పంట రుణం మాఫీ అయిన ప్రతి రైతు సంఘంలో మళ్లీ పంట రుణం తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి ఉన్నారు.

భారీగా ఇసుక డంపులు స్వాధీనం

మానకొండూర్ రూరల్, జూలై 31: మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ శివారులో అక్రమ ఇసుక డంపులపై బుధవారం మానకొండూర్ సీఐ సదన్ కుమార్, మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడి చేసి, దాదాపు 40 ట్రాక్టర్ల మేర ఇసుకను స్వాధీనం చేసు కున్నారు. దానిని మైనింగ్ అధికారులకు అప్పగించారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలించినా, నిల్వ చేసినా, మైనర్లు ట్రాక్టర్లు నడిపినా వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ సదన్ కుమార్ హెచ్చరించారు.

అక్రమంగా మట్టి, ఇసుక తరలిస్తున్న నలుగురిపై కేసు

గట్టుదుద్దెనపల్లి నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను మానకొండూర్ చెరువు కట్ట వద్ద పట్టుకొని డ్రైవర్ నేర్నాల శ్యాం, ఓనర్ సిల్ల మల్లేశంపై కేసు నమోదు చేసినట్లు సీఐ సదన్ కుమార్ తెలిపారు. అలాగే మానేరు వాగు నుంచి ఓ అక్రమంగా ఇసుకను తరలిస్తూ పట్టుబ డిన ట్రాలీ డ్రైవర్ ఆకుల అనిల్, ఓనర్ తాళ్ల సంపత్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఉద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం

కలెక్టరేట్, జూలై 31 : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే